
సంపుటి - 5 మార్చి - 2022 సంచిక - 9

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం....3
తపస్సు కాలం : ఆత్మ యొక్క వసంతకాలం ....5
హృదయ పరివర్తన కాలం ....7
కరోనా –మనం ....10
బైబిల్ దర్శనం ....12
దీక్ష నియమాలు ....14
శుభవచనం బైబిల్ క్విజ్....15
ఇంద్రధనుస్సు....17
ఏంజెల్స్ కార్నర్....18
యువస్పందన....19
బైబిల్ దృశ్యమాలిక....21
శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు....23






**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో
ఫాదర్ ప్రిన్స్
సిస్టర్ హృదయ ASMI
సిస్టర్ క్రిస్టీన CMC
Mr. M. సత్యం
Mr. J. లూర్థు స్వామి
Mrs. K. శ్రీలత
Mr. కిరణ్ కుమార్ రెడ్డి

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadb@gmail.com

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

నేను ఇష్టపడు ఉపవాసమిది:

మీరు అన్యాయపు బంధములను విప్పుడు. ఇతరుల మెడమీది కెత్తిన కాడిని తొలగింపుడు, పీడితులను విడిపింపుడు. వారిని ఎట్టి బాధలకును గురిచేయకుడు. మీ భోజనమును ఆకలిగొనిన వారికి వడ్డింపుడు. ఇల్లువాకిలి లేని వారికి ఆశ్రయమిండు, బట్టలులేనివారికి దుస్తులిండు. మీ బంధువులకు సహాయము నిరాకరింపకుడు"

(యెషయా 58,6-7).

*Congratulations*

Bible Quiz

## 2021 శుభవచనం
## బైబిల్ క్విజ్ విజేతలు

**మొదటి బహుమతి - డి. రూతు, బొక్కలగుట్ట**
**రెండవ బహుమతి - కె. దివ్యశ్రీ, రేపల్లివాడ**
**మూడవ బహుమతి - Sr. రోస్‌లిట్ CMC, చెన్నూర్**

బహుమతి ప్రధాన తేది తరువాత తెలియజేయబడుతుంది

# తండ్రి గారి సందేశం....



## తపస్కాల ఆధ్యాత్మికత

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

క్రైస్తవ ఆధ్యాత్మి జీవనంలోని అతిముఖ్యమైన ఒక కాలం తపస్కాలం. ఈ కాలంలో యేసు ప్రభుని శ్రమలను, మరణమును, పునరుత్థానమును మనం ధ్యానించుకుంటున్నాం. రక్షణకు మూలమైన ఈ సంఘటనలను మనం ఇప్పుడు స్మరించుకొనేటప్పుడు రెండు వేల సంవత్సరాల క్రితం యేసు ప్రభువు సాధించిన రక్షణలో మనం పాలుపంచుకుంటున్నాం. తపస్కాలాన్ని అర్థవంతంగా ఆచరించుకోవడానికి మనం ముఖ్యంగా మూడు కార్యాలు చేయాలి.
- ప్రార్థన, ఉపవాసం, ధర్మక్రియలు.

**1. ప్రార్థన**

ఆధ్యాత్మి జీవితానికి ఊపిరిలాంటిది ప్రార్థన. శారీరకంగా ఎదగడానికి ఆహారం ఎంత అవసరమో, ఆధ్యాత్మికంగా ఎదగడానికి ప్రార్థన కూడా అంతే అవసరం. తెస్సలోనిక ప్రజలకు రాసిన లేఖలో పౌలు గారు "సదా ప్రార్థింపుడు" అని వారికి బోధిస్తున్నారు (1 తెస్సలోని 5,17). యేసు ప్రభువు దైవ కుమారుడైనప్పటికీ తండ్రి దేవుని సదా ప్రార్థించారు. ప్రార్థన అవసరాలను తెలియపరచడం మాత్రం కాదు. ప్రార్థన ముఖ్య ఉద్దేశం దేవునితో అనుబంధమును పెంచుకోవడం. యేసు ప్రభువు తన బహిరంగ జీవితంలోని అన్ని ముఖ్యమైన సందర్భాల్లోను ప్రార్థించారు. బప్తిస్మం పొందినప్పుడు యేసు ప్రభువు ప్రార్థించారు (లూకా 3,21). శిష్యులను ఎన్నుకొనక ముందు యేసు ప్రభువు ప్రార్థించారు (లూకా 6,12). దివ్యరూపధారణ సమయంలో యేసు ప్రభువు ప్రార్థించారు (లూకా 9:28-29). లాజరును సమాధి నుండి లేపకముందు యేసు ప్రభువు ప్రార్థించారు (యోహాను 11,42). గెత్సేమనిలో యేసు ప్రభువు ఆవేదనతో ప్రార్థించారు (మత్తయి 26,42). సిలువ మీద కూడా యేసు ప్రభువు ప్రార్థించారు (లూకా 23,34). యేసు ప్రభువు వలె మనం కూడా ఎల్లప్పుడూ దేవునితో అనుబంధంలో ఎదగాలి, అన్ని వేళల్లో ప్రార్థించాలి.

**2. ఉపవాసం**

క్రైస్తవ ఆధ్యాత్మికలోని మరో ముఖ్యమైన అంశం ఉపవాసం. యేసు ప్రభువు కూడా స్వయంగా ఉపవాసమున్నారు (మత్తయి 4,1-2). ఉపవాసానికి సంబంధించిన రెండు ముఖ్య విషయాలను మనం గుర్తించాలి. మొదటిగా, ఉపవాసపు లక్ష్యం మన శ్రమ ద్వారా రక్షణను పొందడం కాదు. రక్షణ దేవుడు అనుగ్రహించే వరమే. పునీత పౌలు గారు అంటున్నారు. "విశ్వాసం ద్వారా, దేవుని వరము వలననే, మీరు రక్షింపబడితిరి. అది మీ స్వయం కృతం కాదు. దేవుని వరమే (ఎఫెసీ 2,8). ఉపవాసం యేసు శ్రమలను రక్షింపబడడం కోసము కాదు. రెండవదిగా కేవలం

భోజనం చేయకపోవడం ఉపవాసం కాదు, ఆకలి గొన్న వారికి అన్నం పెట్టడం కూడా ఉపవాసములో భాగమే. యెషయా ప్రవక్త అంటున్నారు. "నేను ఇష్టపడు ఉపవాసమిది: మీరు అన్యాయపు బంధములను విప్పుడు. ఇతరుల మెడమీది కెత్తిన కాడిని తొలగింపుడు, పీడితులను విడిపింపుడు. వారిని ఎట్టి బాధలకును గురిచేయకుడు. మీ భోజనమును ఆకలిగొనిన వారికి వడ్డింపుడు. ఇల్లువాకిలి లేని వారికి ఆశ్రయమిండు, బట్టలులేనివారికి దుస్తులిండు. మీ బంధువులకు సహాయము నిరాకరింపకుడు" (యెషయా 58,6-7). ఉపవాసం ఉండేవారు వారు హృదయ పరివర్తన చెందాలి. కావున భోజన విషయంలో మాత్రం కాకుండా మనిషి ప్రవర్తనల్లో కూడా ఉపవాసం వలన మార్పు రావాలి.

**3. ధర్మక్రియలు**

విశ్వాసం హృదయంలో ఉంటే చాలదు. క్రియల్లో కనబడాలి. పునీత యాకోబు గారు అంటున్నారు. "ఆత్మలేని శరీరము నిర్జీవమైనట్లే, చేతలు లేని విశ్వాసమును మృత ప్రాయమే (యాకోబు 2,26). పరలోక రాజ్యంలో ప్రవేశించేందుకు ధర్మక్రియలు చాలా అవసరమని యేసు ప్రభువు చెప్పారు (మత్తయి 25,31-45). పేదలకు, వితంతువులకు, అనాథలకు మనం ప్రత్యేకంగా సహాయం చేయాలి. "పేదలనాదుకొన్నచో ప్రభువుకే అప్పిచ్చినట్లు, ఆ అప్పును ఆయన తప్పక తీర్చును (సామెతలు 19,17). "పేదలనాదుకొనువాడు ధన్యుడు. అతనికి ఆపద వాటిల్లినప్పుడు, ప్రభువు వానిని ఆదుకొనును" (కీర్తన 41,1). పేదలకు సహాయం చేసేటప్పుడు మనం దేవునికే చేస్తున్నాం. దేవుడు సకాలంలో మనకు కూడా సహాయం చేస్తారు. కావున విశ్వాసాన్ని ధర్మక్రియల ద్వారా మనం నిరూపించుకోవాలి.

ఈ తపస్కాలంలో ఈ మూడు విషయాలను దృష్టిలో పెట్టుకొని మన జీవితాలను నూత్నీకరించే ప్రయత్నం మనం చేద్దాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి

**బిషప్ ప్రిన్స్ అంతోని**

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

"ప్రభువును నమ్మినవారు
నూత్న బలమును
పొందుదురు.
వారు పక్షిరాజువలె రెక్కలు
చాచి పైకెగురుదురు.
అలసట లేక పరుగెత్తుదురు.
బడలిక లేక
నడకసాగింతురు"
(యెషయా 40,31)



# తపస్సు కాలం : ఆత్మ యొక్క వసంతకాలం

1. “సౌలు, అతని తనయుడగు యోనాతాను, యావే ప్రజలగు యిస్రాయేలీయులు కత్తి వాతబడిరని వారందరు సాయంకాలము వరకు వారిని గురించి శోకించి ఉపవాసముండిరి” (1 సమూవేలు 1,12)

2. “వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పవిత్రాత్మ వారితో, నేను నియమించిన పనికై బర్నబాను, సౌలును నా కొరకు ప్రత్యేకింపుడు అని పలికెను” (అపోస్తులుల కార్యములు 13,2)

3. మోషే ప్రభువుతో నలువది పగళ్ళు నలువది రాత్రులు గడిపెను. ఆ రోజులలో అతడు అన్నపానీయము లేవియును ముట్టుకొనలేదు. అతడు పలకమీద నిబంధన వాక్యములు, అనగా పదియాజ్ఞలను వ్రాసెను” (నిర్గమ 34,28)

4. “ఇప్పుడైనను మీరు పూర్ణహృదయముతో నా చెంతకు మరలిరండు. ఉపవాసముతోను, సంతసముతోను, ఏడ్పులతోను నా వద్దకు తిరిగిరండు” (యోవేలు 2,12)

5. “ఎనుబదినాలుగు సంవత్సరములుగా విధవరాలై దేవాలయముచెంతనే ఉండిపోయెను. ఉపవాసములు, ప్రార్ధనలు చేయుచు, రేయింబవళ్ళు దేవుని సేవలో మునిగియుండెను” (లూకా 2,37)

6. “మనుష్యుడు కేవలము రొట్టె వలననే జీవింపడు. అని వ్రాయబడి ఉన్నది” (లూకా 4,4)

7. “ఒకడు నీటి వలన, ఆత్మవలన జన్మించిననే తప్ప దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను” (యోహాను 3,5)

8. “నరులు, జంతువులు కూడ ఒకే గమ్యమును చేరుకొందురు. అన్నియు మట్టి నుండి పుట్టినవే, చివరకు మట్టిలో కలిసిపోవునవే” (ఉపదేశకుడు 3,20)

9. “నేను ఉపవాసము చేసి వినమ్రుడనుకాగా, జనులు నన్ను ఆడిపోసికొనిరి” (కీర్తన 69,10)

10. "నేను ఇష్టపడు ఉపవాసమిది: మీరు అన్యాయపు బంధములను విప్పుడు. ఇతరుల మెడమీదికెత్తిన కాడిని తొలగింపుడు, పీడితులను విడిపింపుడు. వారిని ఎట్టి బాధలకును గురిచేయకుడు" (యెషయా 58,6)

11. "నీవు పుట్టిన మట్టిలో మరల కలిసిపోవు వరకు నీవు నొసటి చెమటోడ్చి పొట్టకూడు సంపాదించు కొందువు. నీవు మట్టి నుండి పుట్టితివి కాన చివరకు మట్టిలోనే కలిసిపోవుదువు" (ఆది 3,19)

12. "సజీవుడవగు దేవుడవైన నీ కొరకు నా ప్రాణము ఆరాటపడుచున్నది. నీ దివ్యముఖమును నేనెప్పుడు దర్శింతునా అని తపించుచున్నది" (కీర్తన 42,2)

13. "నీ సంపదలున్న చోటనే నీ హృదయముండును" (మత్తయి 6,21)

14. "ప్రభువును నమ్మినవారు నూత్నబలమును పొందుదురు. వారు పక్షిరాజువలె రెక్కలుచాచి పైకెగురుదురు. అలసట లేక పరుగెత్తుదురు. బడలిక లేక నడకసాగింతురు" (యెషయా 40,31)

15. "మీ నిరీక్షణలో ఆనందింపుడు. కష్టములో ఓర్పు వహింపుడు. సర్వదా ప్రార్థింపుడు" (రోమీ 12,12)

16. "మొదట ఆయన రాజ్యమును, నీతిని వెదకుడు. అప్పుడు అన్నియు మీకు అనుగ్రహింపబడును" (మత్తయి 6,33)

17. "మీరిక హృదయపరివర్తనమునకు తగిన పనులు చేయుడు" (మత్తయి 3,8)

18. "నేను మీతో నిశ్చయముగ చెప్పునదేమన: గోధుమగింజ భూమిలోపడి నశించనంతవరకు అది అట్లే ఉండును. కాని అది నశించిన యెడల విస్తారముగ ఫలించును" (యోహాను 12,24)

19. "తనను నమ్ము వారికి, తనను వెదకువారికి ప్రభువు మేలుచేయును" (విలాప గీతాలు 3,25)

**జనవరి నెల**

**శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు**

మొదటి బహుమతి

**ఎమ్. సుందర్, ఇంద్రవెల్లి**

రెండవ బహుమతి

**ఎ. రజిత, భీమారం**

మూడవ బహుమతి

**ఓ. చంద్రం, ఉట్నూర్**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

**జనవరి నెల**

**ఇంద్రధనుస్సు విజేతలు**

మొదటి బహుమతి

**ఓ. అర్చన, చంద్రపల్లి**

రెండవ బహుమతి

**ఆర్. చరణ్, ఇంద్రవెల్లి**

మూడవ బహుమతి

**ఎ. తేజశ్విని, సిర్పూర్**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**



ప్రార్థన



ఉపవాసం



దానధర్మము

# హృదయపరివర్తన కాలం

మనందరికి తపస్సుకాలము చాలా ముఖ్యమైనది. ఈ కాలము హృదయపరివర్తన చెందటానికి మనందరికి అనుకూలమైన సమయము అని తల్లి తిరుసభ తెలియపరుస్తుంది. యోనా గ్రంథములో నీనెవె పట్టణము 40 రోజులు ముగియగానే నాశనమవుతుందని దేవుడు ప్రవక్త ద్వారా వారికి తెలియపరిచారు. యోనా ప్రవక్త ఆ పట్టణ ప్రజలకు ఒక్క రోజు బోధించగానే ఆ పట్టణ ప్రజలందరు దేవుని మాటను నమ్మి, పరివర్తన చెంది దేవుని ఉగ్రకోపము నుండి రక్షింపబడ్డారు. (యోనా 3,1-5; 4,11) ఆ పట్టణములోని ప్రజలు మారు మనస్సు చెందటం వలన వారందరు రక్షింపబడ్డారు.

"ప్రభువు మార్గమును సిద్ధమొనర్పుడు. ఆయన త్రోవను తీర్చి దిద్దుడు" అని ఎడారిలో బప్తిస్మ యోహాను హృదయపరివర్తన గూర్చి హెచ్చరిక చేసాడు. అది విన్న వారందరు పశ్చాత్తాపపడి, పాపములను ఒప్పుకొని హృదయపరివర్తనము చెందారు. (మార్కు 1,2-4)

దేవుని కుమారుడైన యేసు క్రీస్తు ఈ లోకములో మానవునిగా జన్మించి, బప్తిస్మ యోహాను చేత జ్ఞానస్నానము పొంది పవిత్రాత్మతో అభిషేకింపబడిన తరువాత ఎడారిలో 40 రాత్రింబగళ్ళు ఉపవాసము ఉన్నాడు. తరువాత దేవుని వాక్యంతో సైతాను శోధనలను జయించి ప్రజలకు బోధించడం ఆరంభించాడు. "కాలము సంపూర్ణమైనది, దేవుని రాజ్యము సమీపించినది. హృదయపరివర్తన చెంది సువార్తను విశ్వసింపుడు." (మార్కు 1:15). ఎంతటి దుష్టుడైనా పాపాత్ముడైనా హృదయపరివర్తన ద్వార దేవుని ప్రేమను, క్షమను పొందవచ్చును. మనకంటే ముందుగా మరణించిన అనేక మంది జీవితాలు పాపపు దుర్భరస్థితిలో ఉన్నప్పటికీ వారు దేవుని ఉన్నతమైన పిలుపుకు స్పందించి హృదయపరివర్తన చెందటం వలన, దేవునికి అత్యంత ప్రీతి పాత్రమైన వారయ్యారు. (ఉదా- జక్కయ్య)

హృదయపరివర్తనం అనేది కేవలం, మనస్సుకు, మాటలకు మాత్రమే సంబంధించింది కాదు. "మీరిక హృదయ పరివర్తనకు తగిన పనులు చేయుడు" (లూకా 3:8) అని పరిశుద్ధ గ్రంథం పలుకుతుంది. జక్కయ్య కేవలం మారుమనస్సు పొందటమే కాక, క్రియారూపంలో "ప్రభూ! నేను నా ఆస్తిలో సగము, పేదలకు, దానము చేయుదును. నేను ఎవనికైన అన్యాయం చేసినచో నాలుగు రెట్లు అతనికి ఇచ్చివేయుదును" అని చెప్పాడు. (లూకా 19,8) తద్వారా, ఇంటిలోని వారందరికి దేవుని రక్షణ లభించినది. (లూకా 19,9) ''దుష్టుడు తన మార్గమునుండి వెనుకకు మరలి, బ్రతుకుటవలన నాకు సంతోషము కలుగును" (యెహెజ్కెలు 33:11) అని దేవుడు ప్రకటిస్తున్నాడు. మనం దుష్టమార్గమునుండి వెనుకకు మరలుదాం. పాపజీవితమును విడిచి, ఈ తపస్సు కాలములో నూతన జీవితములోనికి అడుగు పెడుదాం.

యేసు కఫర్నాములో పక్షవాత రోగిని స్వస్థత పరచేముందు, పక్షవాత రోగము కంటే భయంకరమైన పాప రోగాన్ని ప్రభువు స్వస్థపరుస్తున్నారు. (మార్కు 2,1-12). పాపము దేవుని ప్రేమకు, కరుణకు అడ్డు తగులుతుంది. "నీ పాపములు మీకును దేవునికి అడ్డముగా నున్నవి." (యెషయా 59,2) అందుకే పక్షవాత రోగితో "నీ పాపములు క్షమించబడినవి" అని పలికి యేసు ప్రభు పాపమనే అడ్డు గోడను ముందుగా తొలగించాడు. పాపక్షమాపణ పొందకుండా దేవుని నుండి ఏ ఆశీర్వాదాన్ని, దీవెనను మనం పొందలేము.

ఉపవాసము అంటే కేవలము భోజనము చేయకుండా ఉండటం మాత్రం కాదు. ముఖ్యమైన వివిధ ఉపవాసములను ప్రక్కన పెట్టి కేవలము భోజనం గూర్చి మాత్రమే మనం ఆలోచిస్తాము. కంటికి, నాలుకకు, తదితర ఇంద్రియాలకు నిగ్రహం కలిగివుండటమే అన్నిటి కంటే ముఖ్యమైన ఉపవాసము.

దేవుడు పరిశుద్ధుడు అని పవిత్ర గ్రంథములో చాలా చోటలో మనం చదువుతున్నాము. "యావేనైన నేను మీకు ప్రభువును. నేను పవిత్రుడను కనుక నా వలన మీరును పవిత్రులైతిరి" (లేవీ 11,44). మనల్ని సృజించిన దేవునిలో ఐక్యమవడమే లేదా పరలోకములో చేరి దేవుని స్తుతించడమే మన అందరి గమ్యం. దేవుడు పరిశుద్ధుడు కాబట్టి ఆయనలో మనం ఐక్యమవ్వాలంటే మనం కూడా పరిశుద్ధులుగా ఉండాలి. తండ్రి దగ్గరికి వెళ్ళినప్పుడు మన ప్రార్థనలు, విన్నపములు ఆయన వినగలుగుతారు. పాపముతో మనం ఆయన నుండి దూరంగా ఉంటే మన విన్నపములు ఆయన వినలేరు. అదేవిధంగా ప్రభూ చెప్పే మాటలు, చూపే దారులు మనం అర్థం చేసుకోలేము. ఈ తపస్సుకాలములో హృదయ పరివర్తనముతో మన మనస్సులను పరిశుద్ధ పరిచి పరిశుద్ధుడైన తండ్రి దగ్గరికి వెళ్ళే ప్రయత్నాలు మనం చేద్దాం.

# Diocese of Adilabad - Jeevaswaram Mobile App

జీవస్వరం మొబైల్ ఆప్ ఉపయోగించే వారికి శుభవార్త

Good News for Jeevaswaram app Users

## జీవస్వరం మొబైల్ ఆప్ ఆన్‌లైన్ బైబిల్ క్విజ్

## Jeevaswaram Online Bible Quiz

**ఈ సంవత్సరం జీవస్వరం మొబైల్ ఆప్ బృందం నాలుగు బైబిల్ క్విజ్ పోటిలను నిర్వహించబోతుంది.**

*There will be four Bible Quiz Competitions this Year*

| | |
|---|---|
| మార్చి 6, 2022 | March 6, 2022 |
| జూన్ 5, 2022 | June 5, 2022 |
| సెప్టెంబర్ 4, 2022 | September 4, 2022 |
| డిసెంబర్ 4, 2022 | December 4, 2022 |

మొదటి పోటి 6-3-2022 ఆదివారం
సాయంత్రం 5.00 గంటల నుండి 6.00 గంటల వరకు నిర్వహించబడుతుంది.

The first Competition will be conducted on March 6,2022
from 5:00 pm to 6:00 pm

## బైబిల్ క్విజ్ విషయం

## Bible quiz Syllabus

- మత్తయి సువార్త (28 అధ్యాయాలు)
- సత్యోపదేశ సంక్షేపము (జీవస్వరం మొబైల్ ఆప్‌లో క్యాటికీసం పేజిలో అప్లోడ్ చేయబడి ఉంది.

- Gospel of Mathew (28 Chapters)
- Chapter on Catechism (found in Jeevaswaram mobile app)

| బహుమతి | Prize |
|---|---|
| మొదటి బహుమతి - 5000 | 1st Prize - 5000 |
| రెండవ బహుమతి - 3000 | 2nd Prize - 3000 |
| మూడవ బహుమతి - 2000 | 3rd Prize - 2000 |

**ఈ క్విజ్ తెలుగు, మళయాళం మరియు ఇంగ్లీష్ భాషలలో నిర్వహించబడుతుంది.**

Quiz will be in Telugu, Malayalam and English Languages



# కరోనా - మనం

**గత సంచిక తరువాయి భాగం**

ఇశ్రాయేలు దేశం చుట్టు అరబ్బు దేశాలుంటాయి. అంతా ఎడారి ప్రాంతం. గడ్డిపోచ మొలవదు. మీరు ఇశ్రాయేలు చుట్టు ఉన్న దేశాలు చూసి ఇశ్రాయేలు దేశం వెళ్ళండి. అంతా పచ్చదనమే! ఆశీర్వదింపబడిన దేశం అంతే. ఈ రోజుకు ప్రపంచ మంతా వ్యవసాయ టెక్నాలేజిని వారి నుండి నేర్చుకుంటుంది. అలాంటి అద్భుత దేశానికి రెండు సంవత్సరాల్లోనే అతి సమీపంగా వచ్చి నలభై సంవత్సరాలు ఎందుకు గింగిరాలు తిరిగారో ఆలోచించండి. కాదేషు భర్నిలో వారు దేవునికి అవిదేయత చూపారు. అందుకే దేవుడు ముప్పై ఎనిమిది సంవత్సరాలు ఆ ఎడారిలోనే గిరా గిరా తిప్పాడు. మనం చాలా సార్లు ఎం చేస్తామంటే దేవున్ని పట్టించుకోము. ఆదివారం పట్టించుకున్నంతగా సోమవారం పట్టించుకోము. కరోనా వైరస్ లాంటి విపత్తు వచ్చినప్పుడు దేవుడు ఇలా ఎందుకు చేశాడు? అంటాం! దేవుని స్పృహకాస్త ఎక్కువ ఉన్నవాళ్ళం, సజీవ దేవున్ని ఎరిగిన వాళ్ళం కరోనా నుండి పాఠాలు నేర్చుకోకుండా ఇలా గొణగడంలో ఏమైనా అర్థం ఉందా? కరోనా వచ్చి కొన్ని విషయాల్ని తేటతెల్లంగా నిరూపించింది. ఇంతవరకు ఒక వితండవాదం నడిచింది. “డబ్బుంటే చాలు, అంతా కొనేయవచ్చు” అని అంతా కొనలేవని కరోనా నేర్పించింది. మరొక వితండవాదం ఏమిటంటే “అధికారం ఉంటే చాలు, దేన్నైనా సాధించవచ్చు” అని. మానవ అధికారం, మానవశక్తి అన్నింటిని సాధించలేదని కరోనా వైరస్ నిరూపించింది. మనిషి జ్ఞానం ఎంత విర్రవీగిపోయిందంటే నేను మనిషిని కూడ సృష్టించగలను అనే దాక. కానీ, పాపం

ఆ జ్ఞానానికే చిన్న పురుగు అంతు పట్టడం లేదు. ఇప్పటికే అది ముప్పై రెండు రకాలుగా ప్రెడిక్ట్ అయిపోయింది. ఇంకా అది మరికొన్ని రకాలుగా మారిపోతే ఇప్పుడున్న వాక్సిన్ పనిచేయదు. కాబట్టి డబ్బుతో, అధికారంతో, జ్ఞానంతో అన్నిటిని సాధించలేమని కరోనా వైరస్ తేటతెల్లం చేసింది. నేర్చుకున్నామా పాఠం? చాలా మందిలో ఉన్న సమస్య ఏమిటంటే నిశ్శబ్దాన్ని భరించలేరు. ఎప్పుడైతే మీరు నిశ్శబ్దాన్ని ఎదుర్కుంటారో మిమ్ముల్ని మీరు ఎదుర్కుంటారు. మీలో ఏం జరుగుతుందో మీకు తెలుస్తుంది. నిశ్శబ్ధంలోనే దేవుని స్పృహకలుగుతుంది, ఆత్మ స్పృహకలుగుతుంది. నిశ్శబ్ధంలోనే మనం దేవున్ని కలుసుకుంటాం. నిశ్శబ్ధంలోనే మనిల్ని మనం తెలుసుకుంటాం. కమ్యూనికేషన్ విప్లవం వచ్చిన తరువాత ఈ రోజు కరువైంది. ఏమిటంటే నిశ్శబ్ధం కరోన వల్ల మళ్ళీ కాంక్రిట్ రంగల్లో కూడ ఒక్కసారిగా నిశ్శబ్ధం ఆవరించింది. మీరు గమనించారా? బయట వాహనాలు తిరగవు. బయటికి రావాలంటేనే భయపడ్డారు. ఒక తత్వవేత్త ఏమన్నాడంటే దేవుని స్వరం వినాలంటే ఈ లోకపు చప్పుళ్ళను తగ్గించుకోవాలని. ఎందుకు మనకు దేవుని స్వరం వినబడటంలేదు. ప్రభువు ఏమన్నారు. "నా గొర్రెలు నా స్వరం వినును" అని. ఎందుకు మనకు వినబడడం లేదు? ప్రభువు మాట్లాడలేక కాదు, మనం వినలేక! ప్రభువును కలుసుకో లేనంత ఆయన స్వరం వినలేనంత బిజీ అయిపోయాం మనం. అందుకనే మనకు జీవితం అర్థం కావడంలేదు. ఒక క్యాతలిక్ తత్వవేత్త ఒకమాటన్నాడు. బిడ్డలపైన తల్లి కురుపించే ప్రేమను వాత్సల్యం అన్నాడు. బిడ్డలు ఎలాంటి వారైనా తల్లి ప్రేమిస్తుంది. అందుకనే ప్రవక్త విలాపవాక్యంలో ఈ మాట వాడుతున్నారు. "దేవుని వాత్సల్యం ఎడతెగక నిలుచును". గమనించామా? కృతజ్ఞత చెల్లించామా? కృతజ్ఞత కలిగిన బ్రతుకులు బ్రతుకుతున్నామా? "ప్రభువా! కృతజ్ఞత" అని చెప్పడం చాలా సులభం. కాని, కృతజ్ఞతగా జీవించడం చాలా కష్టం. ఈ కరోనా వైరస్ పాండమిక్ మనలో మరింత కృతజ్ఞత భావం పుట్టించగలిగిందా? "ప్రభువా! నువ్వు ఉన్నందుకే నేను బ్రతకగలిగాను" అని జ్ఞాపకం చేసిందా? చేయలేదంటే మన మొద్దుబారినతనమే కారణం. "ప్రభువా! నీ కృప చాలును" అని మన మనస్సులకు సున్నితత్వం ఉంటే మనం నేర్చుకోగలం!


**తరువాయి భాగం వచ్చే సంచికలో**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

"నీవు మట్టి నుండి పుట్టితివి. కనుక మట్టిలోనే కలిసి పోవుదువు"

(ఆదికాండము 3,19)

# మార్కు సువార్త ధ్యానములు



**గత సంచిక తరువాయి భాగం**

## 1.4 ఎడారిలో శోధన - 1:12-13

యేసు క్రీస్తు సాతానును ఎదుర్కోవటానికి ఆత్మచే ఎడారిలోకి నడిపింపబడ్డాడు. సాతానును జయించటానికే మెస్సయా పంపబడ్డాడు. ఇస్రాయేలు ప్రజలు ఈజిప్టు నుండి వాగ్దత్త భూమివైపు పయనించినపుడు 40 సంవత్సరములపాటు ఎడారిలో పయనించారు. ఈ పయనంలో ఎడారిలో వారు శ్రమలకు శోధనలకు గురైనారు. కాని శోధనలో, పరీక్షలలో వారు దేవుని పట్ల తమ విశ్వాసపాత్రతను నిరూపించుకోలేకపోయారు. కాని యేసు క్రీస్తు 40 దినముల పాటు ఎడారిలో మృగముల మధ్య నివసించుచూ శోధింపబడ్డారు. దేవునికి తన విశ్వాస పాత్రతను నిరూపించుకున్నారు. ఆ శోధనలు జయించిన తదనంతరం దేవదూతలు ఆయనకు పరిచర్యలు చేసిరి. దేవుని కుమారుడే శోధింపబడినట్లు, పరీక్షింపబడినట్లు మనము కూడ శోధింపబడుతున్నాము, పరీక్షింపబడుతున్నాము. ఆయన వలె మనకు గూడ దేవుని సహాయము అండగ నిలుస్తుంది. ఆ దేవుని సహాయముతోనే మనము కూడా క్రీస్తువలె అన్ని విధాల దేవునికి విశ్వాసపాత్రులుగ జీవించాలి.

## 2. సువార్తా సారాంశము - 1:14-15

ఈ విభాగము ఉపోద్ఘాతము నుండి యేసుక్రీస్తు బహిరంగచర్యకు మార్గముగ, మార్పుగ పనిచేస్తుంది. యేసుక్రీస్తు గలిలీయ సీమకు వచ్చిన విషయమును ప్రస్తావించుట ద్వారా, ఆయన గలిలీయ సీమలో చేయబోయే సువార్త పరిచర్యను సూచిస్తుంది. క్రీస్తు రాకతో దేవుని రాజ్యము సమీపించినది. దీనినే సూచిస్తూ పౌలు ఇలా అంటాడు. "కాలము పరిపక్వమైనపుడు దేవుడు తన కుమారుని పంపెను" (గలతీ 4,4).

క్రీస్తు రాకడే దైవరాజ్య రాకడ. క్రీస్తు రాకడ మన హృదయ పరివర్తనమును కోరుతుంది. ఎందువలననగా, ఆయన "మనము దేవుని దత్తపుత్రులమగునట్లు, ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విముక్తులను చేసెను" (గలతీ 4,5). క్రీస్తు ఉన్న చోట దైవరాజ్యము, శక్తి, అధికారము ఉన్నాయి. వాటిని చవిచూడటానికి హృదయపరివర్తనము చెంది క్రీస్తును విశ్వసించాలి. క్రీస్తు సువార్త పరిచర్య బప్తిస్మ యోహాను చెరసాలలో బంధింపబడిన నాటి నుండి మొదలైనదని మార్కు తెలియజేస్తున్నాడు.

**3. శిష్యులను పిలుచుట నుండి శత్రువుల కుట్ర వరకు – 1,16–3,6**

**3.1 బెస్తలను పిలుచుట – 1,16–20**

యేసుక్రీస్తు గలిలీయలో తన సువార్త పరిచర్యను ప్రారంభించిన తదుపరి తనను వెంబడింపమని బెస్తవారలను పిలిచారు. వారు ఆయన పిలుపుకు ప్రతిస్పందించి, ఆయనను అనుసరించారు. వారే సిమోను, ఆంద్రేయ అను సోదరులు, జబదాయి కుమారులైన యాకోబు, యోహాను. ఈ మొదటి నలుగురు శిష్యుల ఎంపిక నుండి మనము మూడు విషయములను గమనించగలము. మొదటిగా, యూదుల ఆచారము ప్రకారము శిష్యులు గురువును ఎన్నుకుంటారు. కాని దానికి భిన్నముగ యేసు తన శిష్యులను ఎన్నుకొని పిలుస్తున్నాడు. "మీరు నన్ను ఎన్నుకొనలేదు. కాని నేను మిమ్ము ఎన్నుకొని, మీరు నా పేరిట తండ్రిని ఏమి అడిగినను ఆయన దానిని మీకు ప్రసాదించుటకును, మీ ఫలము నిలిచి ఉండుటకును మిమ్ము నియమించితిని" (యోహాను 15,16). రెండవదిగా, శిష్యుల స్పందనలో పరిత్యజించుట, స్వీకరించుటలు ఉన్నాయి. యేసు పిలిచిన వెంటనే శిష్యులు తమ వృత్తిని, వలలను పరిత్యజించారు. యోహాను, యాకోబు తమ తండ్రిని కూడా విడచిపెట్టి అనుసరించారు. కావున శిష్యత్వం కేవలం పరిత్యజించుట మాత్రమే కాదు, అనుసరించటం, క్రీస్తును అంగీకరించి, స్వీకరించటం. శిష్యులు యేసును అనుసరించారు. ఆయనతో వాసము చేశారు. మూడవది, 1,17లోని వాగ్దానము– "మనష్యుల్ని పట్టువారుగ చేయటం" వారి పిలుపు ఉద్దేశ్యమును, కర్తవ్యమును తెలియజేస్తుంది. యేసుకాలములో బెస్తవారు చాలా సామాన్యులు, విద్యలేనివారు. అటువంటి అతిసామాన్యులు యేసు ప్రభువు శిష్యరికములో "మనుష్యులను పట్టు" గురుతర బాధ్యతకు పిలువబడినారు. ఆ శక్తి వారికి క్రీస్తు ప్రభువు నుండే సంక్రమించింది.

క్రీస్తు తన పరిచర్య ప్రారంభములోనే శిష్యులను పిలుచుట ద్వారా వారిని తన సాక్షులుగా పిలుచుకున్నాడు. అందువలననే యోహాను యేసును గూర్చి తన సాక్ష్యము వివరిస్తున్నాడు. "సృష్టి ఆరంభము నుండి గల జీవవాక్కును గూర్చి మేము మీకు తెలుపుచున్నాము. మేము దానిని చెవులారా విని, కన్నులారా కాంచితిమి. కన్నులారా కాంచుటయే కాదు, మా చేతులు దానిని స్పృశించినవి" (యోహాను 1,1)

**సశేషం.....**




# యాభై రోజుల దీక్ష నియమాలు



**తపోదీక్షను స్వీకరించినవారు కుటుంబములకు దూరంగా వండుకొని, అక్కడ నిదురించు వలయునని గానీ, ఆఫీసులకు పనులకు వెళ్ళకూడదనే నిబంధనలేదు. పిలుపులో గానీ, సంభాషణలో గాని సంబంధ బాంధవ్యాలను తెగగొట్టరాదు. కనుక పిలుపులోను, వస్త్రదారణలోను మార్పుకంటే మనసులో మార్పు కావలయును అని గుర్తుంచుకొనవలయును. మన దగ్గర బంధువులు చనిపోయినప్పడు సాధారణంగా మనం ఏ విధంగా పాల్గొంటామో, అదే విధంగా పాల్గొని బాధ్యతలు నిర్వర్తించవలెను.**

**1.** ప్రత్యేక దుస్తులు (వీలైనంతగా తెల్లని దుస్తులు) పవిత్రతకు గుర్తుగా ధరించవలయును.
**2.** జపమాలను ధరించి, ప్రతిరోజు తప్పనిసరిగా జపమాలను జపించవలయును.
**3.** ప్రతిరోజు విధిగా దివ్యపూజాబలిలో పాల్గొనవలెను.
**4.** ప్రతిరోజు తప్పనిసరిగా బైబిలు పఠించి, ధ్యానించవలయును.
**5.** తరచగా గాని కనీసం 15 రోజులకు ఒక్కసారైనా గాని పాప సంకీర్తనము చేయవలయును.
**6.** విచారణ గురువు ఆధ్వర్యంలోగాని, వారి అనుమతితో గాని తమ తమ సంఘములలో జరుగు అన్ని ప్రార్థన కార్యక్రమములలో పాల్గొనవలయును.
**7.** వారి వారి అవకాశమును బట్టి లేక వెసులుబాటును బట్టి ఒక సంఘములోని దీక్షాపరులందరు కలిసి ఒక నిర్ణీత స్థలములో కనీసం ఒక్కసారి అయినా ప్రార్థన కూటమును నిర్వహించవలయును.
**8.** చలన చిత్రములు టి.వి. తదితర వినోద కార్యక్రమములు చూడకుండా ఉంటే మంచిది.
**9.** నేలపై చాప దుప్పటి దిండుతో (సాధ్యమైనవారు) పరుండవలయును.
**10.** శాఖాహారము మాత్రమే భుజించవలయును.
**11.** జూదము, ధూమపానము, మద్యపానము వదిలివేయవలయును.
**12.** ప్రతిరోజు కనీసము రెండైనా పుణ్యకార్యములు చేయవలెను.
(ఉదా: రోగుల సందర్శన, పరామర్శ, వృద్ధులకు తోడ్పడుట, పేదలను అనాథులను ఆదరించుట మొదలయినవి)
**13.** ప్రతిరోజు ఒక పూటయినా ఉపవాసముండవలయును.
**14.** ఒక ప్రొద్దు భాగమును దేవాలయమునకు గాని, లేదా ఏదైనా సత్కార్యమును చేయుటకు (అన్నదానము, వస్త్రదానము, విద్య, వైద్య సహాయార్థం) విచారణ గురువు సలహా మేరకు వినియోగించవలయును.
**15.** దీక్ష స్వీకరించిన సభ్యులు పరస్పరము “దేవునికి స్తోత్రములు” అని గాని లేక చేతులు జోడించి, అభివాదము చేసికొనవలయును. దీక్షా విరమణ పరిశుద్ధ శనివారము నాడు ఏదైనా (దగ్గరలో ఉన్న) పుణ్యక్షేత్రమును దర్శించి అచ్చట అందుబాటులో ఉన్న గురువు ద్వారా దీక్ష విరమించవలయును.
దీక్షాపరులారా! దయచేసి ఈ విధులన్ని పాటించవలసినదిగా మనవి.

# శుభవచనం బైబిల్ క్విజ్

**బారూకు 1-6 అధ్యాయాలు**

పేరు ...........................ఇంటి పేరు........................విచారణ ..............................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

ఫోన్ నెంబర్.................................

1) మా దేవుడు సర్వదా ..................................................................................

2) మీరు ............................................................................... ద్రోహముగా పాపము చేసితిరి.

3) నేను నా .................................................................... మహానందముతో పెంచితిని.

4) తాను .............................................................. సేవకుడగు యిస్రాయేలునకు దానిని అనుగ్రహించెను.

5) ......................................................................... మనకు మేలుగాని, కీడుగాని చేయలేవు.

6) అప్పుడు ............................................................. మనకు బలమొసగి మనలను నడిపించును.

7) వారికి దేవుడాజ్ఞలపట్ల ...................................................................... లేదయ్యెను.

8) ఆ విగ్రహాములకు .................................................. చేసినను ................................... చేసినను ఒకటే.

9) నిత్యుడైన దేవుని వైభవమను ..............................................................తలపై పెట్టుకొనుము.

10) అచట ............................................................... మీతో నుండి మిమ్ము కాపాడుచుండును.

11) ............................................................ కొల్పోయి మృతలోకమున నున్నవారు నిన్ను స్తుతింపలేరు.

12) ఈ .................................................................. మేము నిన్ను స్తుతింతుము.

13) నీవు దేవుని ........................................................ కప్పుకొనుము.

14) నేను మీతో .................................................... నిబంధనము చేసికొందును.

15) మీరు .......................................... కాక దయ్యములకు బలులు అర్పించి మీ ......................... కలిగించితిరి.

16) దేవుడు ..............................................................లను తోడ్కొని వచ్చును.

17) ప్రజల పుస్తకములోని సంగతులను విని ఏడ్చి ....................................................... ప్రభువునకు .................................................. చేసిరి.

18) దేవుడు వెల్తురునిచ్చుటకు ..........................................., ....................................... చేసెను.

19) నేను ........................................... కాలము నిత్యుడైన దేవునికి మొర పెట్టుదును.

20) మేము ....................................................... సేవించి, ప్రభువు మెచ్చని కార్యములు చేసితిమి.

21) ప్రతివాడును అవి ................................................ కావని తెలిసికొనవలెను.

22) ఎంతవెల ఇచ్చి కొనినని ............................................................ పిల్చుకోజాలవు.

23) నీవు ................................................... నీ ప్రజగా ఎన్నుకొంటివనియు లోకమెల్ల గుర్తించును.

24) బిడ్డలారా! మీరు ............................................. తెచ్చుకొని దేవునికి మొరపెట్టుడు.


25) ......................................................... బలము వివేక మెచట లభించునో ఎరుగుదు.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ మార్చి నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: యెహెజ్కేలు గ్రంథం 1 –24 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

"మీ శత్రువులను ప్రేమింపుడు. మిమ్ము హింసించువారి కొరకు ప్రార్థింపుడు" (మత్తయి 5,44) ఈ సందేశమును తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.




పేరు:................................వయస్సు.......తరగతి.......స్థలం...............

సూచన :

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ మార్చి నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.




# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**"దేవునకు కృతజ్ఞతలు. ఏలయన ఆయన మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను వ్యాపింప జేయుచు ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సాహముతో ముందుకు నడుపుచున్నాడు. ఏలన మేము రక్షించబడి వారికిని, నాశనమొందు వారికిని దేవుని కర్పితమగు క్రీస్తుని సుగంధమై ఉన్నాము." (2 కొరింతీ 2,14-15**

**ప్రియమైన చిన్న బిడ్డలారా,**

మనం యేసయ్య సుగంధమై ఉన్నాము. యేసయ్య నుండి మాకు లభించిన క్రీస్తును గూర్చిన సువాసనను వ్యాపింప చేయడానికి యేసయ్య మనల్ని పిలుస్తున్నారు. "ప్రజలు మీ సత్కార్యములను చూచి పరలోకమందున్న మీ తండ్రిని సన్నుతించుటకు మీ వెలుగును వారి యెదుట ప్రకాశింపనిండు'' (మత్తాయి 5,16). యేసయ్య నామములో జ్ఞానస్నానం పొంది దేవుని బిడ్డలమైన మనము మన హృదయములో ముద్రింపబడిన యేసయ్య ప్రేమ సువాసనను మన జీవితంలో, మన చుట్టూ ఉన్నవారు అనుభవించాలి. యేసయ్యలాగా ఇతరులను ప్రేమించటం ''నా తండ్రి నన్ను ప్రేమించినట్లు, నేను మిమ్ము ప్రేమించితిని. మీరు నా ప్రేమ యందు నెలకొని ఉండుడు" (యోహాను 15,9). మనం చూపించే ప్రేమ, త్యాగం, క్షమ, ఓర్పు, సహనం మన తోటి వారికి పేదలకు సహాయం చేయడం మనల్ని నిందించిన వారిని, మనల్ని ఇష్టపడని వారిని క్షమించడం. మన చిన్న చిన్న త్యాగాల ద్వారా మన తోటి వారికి మనం తోడ్పడుదాం. ప్రతిరోజు దివ్యపూజాబలిలో యేసయ్యను స్వీకరించి, ప్రార్థన శక్తితో ఈ తపస్సు కాలంలో ముఖ్యంగా సిలువ మార్గంలో పాల్గొనాలి. యేసు క్రీస్తు సుగంధంగా మారుదాం. ఆ సుగంధాన్ని అందరు ఆస్వాదించటానికి కారణంగా మారుదాం.

దేవుడు మనల్ని ధారాళంగా దీవించును గాక!



# మేము ఏమి చేయవలయును?

యేసుక్రీస్తు నాథునియందు ప్రియ బిడ్డలారా, మనం తపస్సు కాలములోనికి ప్రవేశించి ఉన్నాం. మన జీవితములను పరిశీలించి దేవునితో ఉన్న సంబంధములో వచ్చిన పొరపాటులకు మన్నింపు దయచేయుమని కోరుతూ ప్రార్ధనలో, ఉపవాసములో, త్యాగప్రవృత్తులతో జీవిస్తున్న దినములు తపస్సుకాలం.

ఈ తపస్సుకాలముల జీవితంలో మనం అడగవలసిన ఒక ప్రశ్న ఉన్నది. లూకా 3,10లో స్నాపకుని మాటలు వినిన యూదులు ఆయనతో అడుగుతున్నారు. "మేము ఏమి చేయవలయును"? ఇదే ప్రశ్నని మనం లూకా 10,25లో యువకుడు యేసు ప్రభుని నిత్యజీవితము పొందుటకు నేను ఏమి చేయవలయును అని అడిగినట్లు, మరియు అపోస్తులుల కార్యములు 2,37 పేతురు గారి మాటలను వినిన జనసమూహం అడిగారు మేము ఏమి చేయవలయును. అపోస్తలుల కార్యములు 16,30 మరియు 22,10లో ఇదే ప్రశ్న మనం చూస్తున్నాం.

ఈ పశ్నకు ఉన్న సమాధానం యోహోషువా 3,5లో మనం చూస్తున్నాం. మిమ్ములను మీరు పవిత్ర పరచుకొనుము. మిత్రులారా, ఈ తాపస్సుకాలం మనలను పవిత్ర పరచుకోవటానికి ఉన్న రోజులే. దీనికి ఉన్న మార్గములే ప్రార్థన ఉపవాసం, దీక్ష మరియు త్యాగ ప్రవృత్తము. యెహోషువ 7వ అధ్యాయములో మనం ఆకాను అనే వ్యక్తిని గురించి చదువుతున్నాం. ఇశ్రాయేలీయులు అద్భుతముగా యెరికో పట్టణమును స్వంతం చేసిన తరువాత సొంతము ఉన్న హాయి అని పురమును పట్టుకోవడానికి ప్రణాళిక చేస్తున్నారు. వేగు నడపడానికి పంపినవారు చెప్పిన ప్రకారము కొంత సైనికులను వెళ్లిరి కానీ, హాయి పురవాసుల చేతిలో సైనికులు ఓడిపోయారు. చాలా మందీని పురవాసులు

చంపేశారు. ఇది వినిన యెహోషువ మరియు యిస్రాయేలీయుల పెద్దలు తమబట్టలను చించుకొని తమ తలపై దుమ్ము పోసుకొని చీకటి పడువరకు యావే మందసము ముందట సాష్టంగా పడి ఉండిరి.

వారు దేవునితో ప్రార్థన చేసారు. ఈ ఓటమికి కారణం ఏమి అని. దేవుడు సాయంకాలం వారితో మాట్లాడారు. ఇస్రాయేలీయులు పాపం చేసిరి. శపింపబడిన వస్తువులను వారు తమతో దాచుకున్నారు అని చెప్పారు. యెహోషువ అది ఎవరు అని కనిపెట్టాడు. అది కార్మి కుమారుడైన ఆకాను. యెహోషువా ఆకానును పిలిచి ఆయన చేసిన పని ఏమిటి అని అడిగాడు. దోపిడి వస్తువులందు కొన్ని వస్తువులను అతడు తీసుకొని తన గుడారములో నెలపై గోతిని తవ్వి దానిలో ఈ వస్తువులను పెట్టి గోతిని పూడ్చిపెట్టి దానిపై తన పరుపులను పరచి పెట్టాడు. ఎవరు చూడలేదు అని అనుకున్నాడు. కానీ, దేవుడు చూసాడు. ఆయన పాపం ఇస్రాయేలీయుల ఓటిమికి కారణమయినది.

మిత్రులారా, మనము కూడా ఈ విధముగా మన జీవితములో కొన్ని అవస్థలను ఎవరికీ తెలియకుండా దాచి పెట్టి ఉండవచ్చు. అలాగని ఎవరికీ తెలియదులే అని అనుకొనిఉండచ్చు. కానీ, దేవుడు అన్నియు చూస్తున్నారు. ఎందుకంటే సీరాపుత్ర 23,19 "ప్రభు నేత్రములు సూర్యుని కంటే పదిరేట్లు కాంతివంతముగా ఉండును. అవి మనం చేయు ప్రతికార్యములను మన రహస్యములన్నిటిని గమనించుననియు అతడు ఎరుగును" అని సెలవిస్తుంది. కావున ఈ తపస్సుకాలం దేవుని దగ్గరకు రావడానికీ ఉన్న కాలమే.

పునీత ఫ్రాన్సీస్ పాపు గారు, పునీత పయస్ 12వ పాపు గారు చెప్పిన మాటలని తీసుకొని ఈ విధముగా అన్నాడు. "నేటి పెద్ద తప్పు ఏమిటంటే మానవుడు పాప భావాన్ని కోల్పోయాడు". లూకా 15 తప్పిపోయిన కుమారునిలాగే కూడా తిరుగు ప్రయాణం చేస్తాం. మన పాపాలకు మన్నింపు దయచేయుమని దేవున్ని కోరుకుందాం. (సీరాపుత్ర 17,24)


సెలవిస్తున్నది. దేవుడు పశ్చాత్తాపపడు వారిని తన చెంతకు చేర్చుకొనును.

2 సమూవేలు 11వ అధ్యాయములో దావీదు రాజు చేసిన పాపములను మరియు నాతాను ప్రవక్త దావీదు రాజు చేసిన పాపములను అతనికి తెలియపరచిన తరువాత దావీదు రాజు, పశ్చాత్తాపముతో దేవుని సన్నిధిలో ప్రార్థన చేస్తున్నాడు. కీర్తన 51,11 దేవా నా నుండి నీ పవిత్రాత్మని తీసివేయకండి అని. మనం తప్పు చేసినప్పుడు మనలో ఉన్న ఆత్మ అభిషేకం మనం కోల్పోతున్నాం. దావీదు ఈ విధముగా పలకడానికీ కారణం ఉంది. దేవుడు ఎన్నుకొనిన ఇస్రాయేలీయుల రాజుగా సల్మోను దేవుని దృష్టిలో తప్పు చేసిన తరువాత అయిన ఆత్మని కోల్పోతున్నాడు. మరియు మన జీవితం ఇలాగే ఉండే అని కన్నులారా చూసివాడే దావీదు. కావున ఆయన ఈ విధముగా ప్రార్థించాడు.


మనము మన పాపములను గురించి పశ్చాత్తాపపడి తిరిగి వచ్చినట్లైతే దేవుడు మన బ్రతుకును మారుస్తాడు. యోనా ప్రవక్త గ్రంథం మనకు నేర్పిస్తున్న సత్యం ఇదే. పాపముతో నిండి పోయిన నినివే పురవాసులు యోనా ప్రవక్త మాటలను ఆలగించిన గోన సంచి ధరించి, బూడిద మట్టిని పూసుకొని ఉపవాసముతో ప్రార్థన చేసినప్పుడు దేవుడు వారి నుండి శాపములు తొలగించాడు. 2రాజుల గ్రంథం 20,3 హిజ్కియా రాజు ప్రార్థన చేసినప్పుడు దేవుడు అతనిని వ్యాధి నుండి రక్షించాడు మరియు అతని ఆయువును 15 సంవత్సరాలు పొడిగించారు. మిత్రులారా, ప్రభువు మనలను ఈ తపస్సు కాలములో తన దగ్గరికీ రమ్మని పిలుస్తున్నాడు. యోవేలు గ్రంథం 2,13 "నీ బట్టలు కాదు నీ హృదయమును చించుకొనవలయును అని సెలవిస్తున్నది". యెషయా 1,18 ప్రభువు ఇట్లనుచున్నాడు: రండి, మన వివాదమును పరిష్కరించుకొందము. మీ పాపములు సింధూరమువలె ఎర్రగానున్నను, మంచువలె తెల్లనగును, కెంపువలె ఎర్రగానున్నను, ఉన్నివలె తెల్లనగును అని అహ్వానిస్తున్నాడు. ఈ తపస్సుకాలములో దేవుని దగ్గరకి వెళదామా?

దేవుడు మిమ్ములను దీవించునుగాక!

# బైబిల్ దృశ్యమాలిక




జోసఫ్‌తోపాటు ఈజిప్టుకు వచ్చిన హెబ్రీయులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, ఆస్తి ఐశ్వర్యాలు అనుభవించారు. తరువాత పరిపాలనలో వారు బానిసత్వానికి గురి అయినారు. వీరిబలము బలగమునకు భయపడి వీరికి పుట్టిన మగబిడ్డలందరిని నదిలో పారవేయమని ఫారో ఆజ్ఞ అయినా ఒక హెబ్రీ స్త్రీ తన కొడుకును మూడు నెలలు కాపాడు కొన్నది. తరువాత ఒక బుట్టలో బిడ్డను పడుకోపెట్టి ఆ బుట్టను నైలు నదిలోకి విడిచింది.




హెబ్రీయుల బిడ్డ!
నదిలో పారెయ్యండి..
ఎంత అందంగా ఉన్నాడో చూడు! ఎలా చంపగలం?
నేను పెంచుకుంటా. నీళ్ళలో దొరికాడు కనుక "మోసెసె" అని పిలుచుకుంటా!
!!
ఫరో భవనంలో రాకుమారుడుగా పెరిగాడు "మోసెసె"
!!

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**విలాప గీతాలు 1-5 అధ్యాయాలు**

1) పాపము (5,16)

2) నరులను (3,31)

3) నగరము (1,4)

4) మట్టికుండలతో (4,2)

5) బట్టబయలు (4,22)

6) సంతోషము (5,15)

7) కలకాలము (5,19)

8). భోజనము (1,11)

9) వేదనను (1,20)

10) తలపై బూడిద (2,10)

11) నిరాశపాలు (3,65)

12) కన్నీళ్లు (3,49-50)

13) ప్రభువునకు (2,19)

14) అగ్నిని (1,13)

15) ప్రభువు (2,19)

16) కంచె (3,7)

17) చెత్తదిబ్బను (3,45)

18) మణుల (4,7)

19) గతింప, కరుణ (3,22)

20) మార్గములను, ప్రభువు (3,40)

21) నిరర్థకముగా (4,17)

22) ఆదరించువాడు (1,17)

23) బోధించువారు (2,9)

24) నమ్మువారికి, ప్రభువే (3,25)

25) కార్యములను 3,37)

**వచ్చే నెల పాఠ్యాంశం: యెహెజ్కేలు గ్రంథం 1-24 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com